# గార్లపహాడ్‌ని మండలం చేయండి..!

ఒక లక్ష్యం కోసం గ్రామస్తులంతా ఏకమయ్యారు.. చుట్టూ 15గ్రామ పంచాయతీలను ఏకం చేశారు.. 10మంది సర్పంచుల తీర్మానం చేసి 10వేల మంది తో సంతకాల సేకరించారు. మా ఊరును మండలం చేయాలంటూ 200 రోజులుగా నిత్యం రిలే దీక్షలతో నిరసన తెలియజేస్తున్నారు... ఇదీ మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలం గార్లపహాడ్ గ్రామస్తులు కథ..కాదు వ్యథ..కాదు కాదు బాధ.

*- మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మానవహారం చేపట్టిన గ్రామస్తులు



రోడ్డుపై వంటావార్పు చేపట్టిన మండల జేపీసీ



పాదయాత్రగా కలెక్టరేట్‌కు చేరుకున్న మండల జేపీసీ నాయకులు

- దాదాపు 200రోజుల రిలే దీక్షలు
- 10జీపీల సర్పంచుల తీర్మాణం..
- 10వేల మందితో సంతకాల సేకరణ
- ప్రజావాణిలోనూ మండల జేఏసీ వినతులు

ప్రస్తుతం కోయిలకొండ మండలంలో గార్లపహాడ్ ఒక గ్రామపంచాయతీ. అయితే తమ పంచాయతీకి ఒక మండలం కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని, గార్లపాడును మండలం చేయాలంటూ దాదాపు 194రోజులుగా దీక్షలు చేస్తున్నారు. మండల ఏర్పాటుకు జేఏసీగా ఏర్పడ్డారు. నిత్యం ఏదో ఒక రూపంలో నిరసన తెలుపుతున్నారు. ఇప్పటికే మూడుసార్లు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిప్రతం అందజేశారు. టీపీసీసీ స్పోక్స్ మెన్, రాష్ట్ర అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మండల జేఏసీకి మద్దతు తెలిపారు. గార్లపాడ్‌ను మండలం చేయకపోతే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. జేపీసీతో కలిసి కలెక్టర్‌కు వినతి కూడా అందజేశారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకుమ సైతం వినతిపత్రం అందజేశారు. మండల జేఏసీ కన్వీనర్ రామానాయక్, కో కన్వీనర్ వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో గార్లపాడ్ గేట్ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. గార్లపాడ్ స్టేజీ వద్ద వంటావార్పు, రోడ్డుపై ధర్నాలాంటి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న మండలమైన మాడ్గుల మండలంలో14పంచాయతీలను ఏడు గ్రామ పంచాయతీలుగా విడదీసి ఇర్విన్‌ను నూతన మండ లంగా చేశారని, 15గ్రామపంచాయతీలు ఉన్న గార్లపాడ్‌ను ఎందుకు మండలం చేయరని జేపీసీ నాయకులు, గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే సమస్యను చాలా సార్లు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని ఆవేదన చేస్తున్నారు. ప్రభుత్వమే స్పందించి గార్లపాడును మండలంగా ప్రకటించాలని కోరుతున్నారు.

**గార్లపహాడ్ పంచాయతీ వివరాలు..**

గార్లపహాడ్ చుట్టూ సుమారు 15పంచాయతీలు కలిపి 30వేలకు పైగా జనాభా ఉన్నది. ఒక్క గార్లపాడు పంచాయతీ జనాభా 3వేలు. గ్రామంలో 1963లో జెడ్పీ హైస్కూల్ ఏర్పడగా, ఒక ప్రాథమిక పాఠశాల, రెండు ప్రైవేట్ పాఠశాలలు కూడా ఉన్నాయి. చుట్టూ 16గ్రామాల నుంచి జెడ్పీ హైస్కూల్‌కు విద్యార్థులు వస్తున్నారు. ఆయుర్వేద దవాఖానతోపాటు, ఒక సబ్ సెంటర్ కూడా ఉన్నది. దీంతోపాటు సహకార బ్యాంక్ ఉండడంతో రైతులకు సేవలు అందుతున్నాయి.

**గార్లపాడ్ పరిధిలోని 15పంచాయతీలు:** గార్లపాడ్, దామాయపల్లి, అభంగపట్నం, కానాయపల్లి, లింగుపల్లి, గంగ్యానాయక్ తండా, రాంపూర్, మల్కాపూర్, బోడనిగుట్టతండా, సోమ్లానాయక్‌తండా, రాజునాయక్‌తండా, కేశవపూర్, పిరికివీడు, తిరుమలంపల్లి, చంద్రాస్‌పల్లి.

**ఇప్పటికే మండలం చేయాల్సి ఉండే..**

గార్లపహాడ్‌ను ఇప్పటికే మండలం చేయాల్సి ఉన్నది. అన్ని రకాల అర్హతలతో పాటు అని వసతులు ఉన్నాయి. గార్లపహాడ్‌లో ఇప్పటికే ఇక దాత ఎకరా స్థలం విరాళంగా ఇచ్చాడు. అన్ని రకాల ఏర్పాట్లు చేయడానికి తగినన్ని గదులు కూడా ఉన్నాయి. 10మంది సర్పంచులు మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే, కలెక్టర్లకు వినతులు సమర్పించాం. ఉన్నతాధికారులు, పెద్దలు సర్కార్ దృష్టికి సమస్య తీసుకెళ్లి మండలం ఏర్పాటుకు కృషి చేయాలి.



మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# ఆయకట్టుకు నీరు విడుదల..

- కోయిల్‌సాగర్ సాగునీటిని ఆయకట్టుకు విడుదల చేసిన ఎమ్మెల్యేలు
- దేవరకద్రలో 130 మందికి సియం సహాయనిధి చెక్కుల పంపిణీ



కోయిల్‌సాగర్ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యేలు

**దేవరకద్ర, ఆగస్టు 01 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీనీటి పారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ సాగునీటిని మంగళవారం ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డిలు ఆయకట్టుకు విడుదలకు చేశారు. ఈ సందర్భంగా వారు జలపూజ చేసిన తరువాత నీటిని ఆయకట్టుకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డిలు మాట్లాడారు. సాగునీటిని ఆయకట్టు రైతులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిషలు పాటుపడుతుందన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యంపీపీలు రమాశ్రీకాంత్‌యాదవ్, హర్ష వర్దన్‌రెడ్డి, వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మరెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ దోకూర్ నరేందంరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, నాయకులు బాల్‌రాజ్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, రాము, సంబందిత అధికారులు, రైతులు, బీఆర్‌ఎస్ మండల నాయకులు, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సియం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

దేవరకద్రలో మంగళవారం నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన దాదాపు 130 మందికి రూ.40లక్షల సియం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో - మిగతా2లో..

## ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం
# రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం...

- రూ.5వేల కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి...
- ప్రభుత్వ పథకాల్లో పేద ఆర్యవైశ్యులకు స్థానం కల్పించాలి...
- కల్వకుర్తిలో ఆర్డీఓకు వినతి...



2లో

ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# వరుస బదిలీలు..

- మొన్న పోలీస్ శాఖ, నేడు రెవెన్యూ శాఖ..
- ఎన్నికల నేపథ్యంలో సర్కార్ నిర్ణయం
- ఉమ్మడి జిల్లాలో 44 మంది తాసిల్దార్ల బదిలీలు..

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఆగస్టు1, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 44మంది తాసిల్దార్లు ఇతర జిల్లాలకు బదిలీ కాగా ఇతర జిల్లాల నుంచి 44మంది వారి స్థానాల్లో రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తాసిల్దార్ల బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తున్నది. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి మొత్తం 11మంది తాసిల్దార్లు రానున్నారు. అందులో జోగుళాంబ గద్వాల జిల్లాలో పని చేసిన కే ఎల్లన్న, సుందరరాజు, నారాయణపేట జిల్లాలో పని చేసిన నాగలక్ష్మి, తిరుపతయ్య, నాగర్‌కర్నూల్ జిల్లాలో పని చేసిన సీ కృష్ణయ్య, మల్లికార్జున్‌రావు, ఆర్ రాజు, క్రిస్టియన్ నాయక్, వికారాబాద్ జిల్లాలో పని చేసిన విద్యాసాగర్‌రెడ్డి, పీ శ్రీనివాస్‌రెడ్డి, వనపర్తిలో పని చేసని పీ ఏసయ్యను కేటాయించారు. గద్వాల జిల్లాలో ఏడుగురు తాసిల్దార్లు బదిలీ కాగా వారి స్థానాల్లో మహహబ్‌నగర్ లో పని చేసిన జే సువర్ణరాజు, ఆర్ మంజుల, వీ రాంబాబు, వికారాబాద్‌లో జిల్లాలో పని చేసిన అశ్వక్ రసూల్, వహీదా ఖాథూన్, షాహీదాబేగం, సంగారెడ్డి జిల్లాకు చెందిన వై వెంకటేశ్‌ను కేటాయించారు. నారాయణపేట జిల్లాకు సంబంధించి నూతనంగా ఐదుగురిని కేటాయించారు. వనపర్తి జిల్లాలో పని చేసిన నలుగురు ఎన్ సింధూజ, వీ ఘాన్సీ రాం, సునీత, బి నరేందర్ మహబూబ్‌నగర్ జిల్లాలో పని చేసిన బీ శ్రీనివాసులును మొత్తం ఐదుగురికి నారాయణపేటకు కేటాయించారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు మొత్తం 10మందిని కేటాయించారు. అందులో మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేసిన చెన్నకిష్టయ్య, జేకే మోహన్, నల్గొండ జిల్లాలో పని చేసిన ప్రమీళ, ఎల్ మంగ, ఎస్ సైదులు, వనపర్తి జిల్లాలో పని చేసిన జే శ్రీనివాసులు, ఎల్ రాజేందర్‌గౌడ, ఏ పాండు, సంగారెడ్డి జిల్లాలో పని చేసిన పీ ఆశా జ్యోతి కలిపి మొత్తం 10 మందిని నాగర్‌కర్నూల్‌కు కేటాయించారు. వనపర్తి జిల్లాకు మొత్తం 11మందిని కేటాయించగా జోగుళాంబ గద్వాలలో పని చేసిన మదం మోహన్, ఆర్ రాజు, ఆర్ వరలక్ష్మి, ఏ యాదగిరి, బీ లక్ష్మి , ఎస్ కిషన్, ఎన్ జ్యోతి, నాగర్‌కర్నూల్ జిల్లాలో పని చేసిన ముత్యాలు, ముజఫర్ హుస్సేన్, ఎస్ శ్రీనివాసులు, మహబూబ్‌నగర్‌జిల్లాలో పనిచేసిన రాత్లావత్ పాండును కేటాయించారు. వీరు ఈ రెండ్రోజుల్లో రిపోర్ట్ చేయనున్నారు.

## నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి
# మరోసారి సీఎం కేసీఆర్ వరాల జల్లు...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 01 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి సీఎం కేసీఆర్ సహకారంతో రూ.60 కోట్ల 65 లక్షల నిధులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మంజూరు చేయించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం తన సిఫార్సు మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.60 కోట్ల 65 లక్షల నిధులు మంజూరయ్యాయని, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.30కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విస్తరణ పనుల కోసం రూ.25 కోట్లు, సైన్స్ సెంటర్ నిర్మాణానికి రూ.1కోటి, ఇంటిగ్రేటుడ్ వెజిటేబుల్ మార్కెట్ అదనపు పనుల కోసం రూ.4కోట్లు, గుడిపల్లి గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కన డ్రైనేజీ నిర్మాణానికి రూ.65లక్షలతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.166 కోట్ల రూ.5లక్షల నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీతాలు అడిగితే గుర్రాలతో తొక్కించారు..



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

- గత ప్రభుత్వాలు ఆశ కార్యకర్తలను పట్టించుకోలే..
- తెలంగాణ వచ్చాకే జీతాలు,గౌరవం పెరిగింది..
- ఆశ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎక్సైజ్, పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఆగస్టు1, ప్రభాతవార్త:** సమైక్య రాష్ట్రంలో చాలీ చాలనీ బతుకీడుస్తున్నామని తమ వేతనాలు పెంచాలని ఆశ కార్యకర్తలు ఇందిరాపార్క్‌వద్ద ధర్నాకు దిగితే అప్పటి పాలకులు వాటర్ క్యాన్లతో నీళ్ల కొట్టి, గుర్రాలతో తొక్కించి హింసించారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాతే ఆశ కార్యకర్తల జీతాలు పెరిగాయని, వారికి గౌరవం పెరిగిందని మంత్రి చెప్పారు. జిల్లా కేంద్రంలోని మునిస్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఆశ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆశ కార్యకర్తలు ఎంతో కీలక పాత్రం వహిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో ఆశలు అద్భుతంగా పని చేశారన్నారు. ఆశ కార్యకర్తలను గతంలో కొన్ని కార్మిక సంఘాలు వెంట తిప్పుకున్నాయని కానీ వారి సమస్యలు పరిష్కరించలేదని, బీఆర్‌ఎస్ కేవీ మాత్రం వారి వెన్నంటే నిలిచిందన్నారు. ప్రతి ఆశ కార్యకర్త కుటుంబానికి తాము అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. హెచ్ఎండీఏ ద్వారా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందుతున్న స్థాయిలో ముడా ద్వారా మహబూబ్‌గర్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, పార్టీ పట్టణాధ్యక్షుడు శివరాజ్, నాయకులు చెరుకుపల్లి రాజేశ్వర్, అనంతరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు జిల్లాలో పూర్తిస్థాయి
# ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 01 ప్రభాతవార్త :** జిల్లాలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళ వారం జిల్లా ఐడిఓసి సమావేశం హాల్‌లో జిల్లా ఎస్పీ సృజన, జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌తో కలిసి గద్వాల, అలంపూ ర్ నియోజకవర్గాలలోని సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతోవచ్చే సాధారణ అసెం బ్లీ ఎన్నికలకు జిల్లాలో చేపట్టాల్సిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబ డే అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పో లింగ్ కేంద్రాలను సందర్శించి చేపట్టాల్సిన పనులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో 592పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడే అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి నెలకొన్న సమస్యలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నియమ నిబందనలకు లోబడి ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో నియమించబడిన సెక్టోరియల్ అధికారి, పోలీస్ అధికారులు వారి ప్రధాన బాధ్యతలు ముఖ్యమని, పోలింగ్ స్టేషన్ పరిధిలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని లేనిచో ఆర్ఓ దృష్టికి తీసుకురావాలని మీ పరిధిలో ఉన్న సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గుర్తించాలని, ఏవైనా గ్రూపులుగా ఉండి భయపెడుతున్నారా, లిక్కర్, కాష్ ఓటర్లకు ఆశచూపి ఓటు దుర్వినియోగం చేస్తున్నారా, రెండు కులాల మధ్య గొడవలు ఏమైనా ఉన్నాయాని గుర్తించాలని, మీ పరిధిలో ఎంత మందిని గుర్తించారు. ప్రజల సమక్షంలో సంతకాలు తీసుకోవాలని తెలిపారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ జిల్లాలో 44 సెక్టార్లు ఉన్నాయని, ప్రతి సెక్టార్‌లో రెవెన్యూ, పోలీస్ అధికారులు ఉంటారని, ఎన్నికల డ్యూటీ చేసే క్రమంలో ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, సెక్టోరియల్ అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.





అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ



హాజరైన అధికారులు

# రెండ్రోజుల్లో నోటిఫికేషన్..?

- 2023-25 ఎక్సైజ్ పాలసీకి సర్కార్ సన్నాహాలు
- నవంబర్ 30తో ముగియనున్న గడువు
- ముందస్తు టెండర్లపై సర్వత్రా చర్చలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1, ప్రభాతవార్త :** నూతన మద్యం పాలసీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మూడు నెలలు ముందుగానే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తున్నది. ఈమేరకు నేడో, రేపో టెండర్లకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడనున్నట్లు సమాచారం. దీనిపై ఉమ్మడి జిల్లాలో ఆసక్తికర చర్చ కొనసాగింది. తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికలు డిసెంబం-జనవరిలో జరగనున్న నేపథ్యంలో పాత మద్యం పాలసీకి సంబంధించిన గడువు నవంబర్30 ముగియనుండగా కొత్తగా టెండర్లు ముందే నిర్వహిస్తారా..లేక ఎలక్షన్ ఆయ్యాక నిర్వహిస్తారా..అని మద్యం వ్యాపారులు తర్జనభర్జన పడుతున్న నేపథ్యంలో రెండు మూడు రోజుల్లోనే నోటిఫికేషన్ విడుదల అవుతుందంటూ వార్తలు రావడంతో వ్యాపారుల అనుమానాలకు తెరదించినట్లైంది. ఈనెల 4న నోటిఫికేషన్ విడుదల చేస్తున్నారని, వారం రోజులు గడువు విధించి దరఖాస్తులను స్వీకరిస్తారని, 19న లాటరీ ద్వారా నూతన మద్యం షాపులకు సంబంధించి ఫలితాలు వెల్లడించనున్నట్లు సమాచారం ఉన్నది. ఈమేరకు హైదరాబాద్‌లో ఎక్సైజ్ శాఖ కమిషనర్ అన్ని జిల్లాల డీసీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్, గడువు, పాలసీ వివరాలకు సంబంధించి చర్చ జరిగినట్లు తెలిసింది.

ఇదిలా ఉండగా ప్రస్తుత మద్యం దుకాణాల గడువు నవంబర్ 30తో ముగుస్తుండగా నెల ముందుగా నోటిఫికేషన్ రావాల్సి ఉండగా మూడు నెలల ముందుగా రావడంతో చర్చనీయాంశయమైంది. ఆదాయ సమీకరణ కోసమే సర్కార్ ముందస్తుగా టెండర్లను ఆహ్వానించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు
# తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 01 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశంలో రివ్యూ ఆఫ్ హెల్త్ డిపార్టుమెంట్, సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలన్నారు. ఆసుపత్రులలో బెడ్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులను తనిఖీచేయాలని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్‌సెంటర్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి సబ్ సెంటర్లలో సర్పంచ్‌ల, పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎం, ఆశాలతో సమావేశాలు నిర్వహించి పరిస్థితులను గమనించాలన్నారు. గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని మందులు అందుబాటులో ఉండలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపి చక్కగా నిర్వహించాలన్నారు. డెంగీ కొరకు వార్డు పెట్టాలని తెలిపారు. సమావేశంలో డిఎంహెచ్ఓ రామ్‌మనోహర్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రంజిత్, డా. సౌభాగ్యలక్ష్మి, డా. శైలజ, బిక్షపతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్లు పాల్గొన్నారు.

# ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు తాగించాలి...

## గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 01 ప్రభాతవార్త :** ప్రతి తల్లి తమబిడ్డకు తల్లిపాలు అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ, జిల్లా వైద్యారోగ్యశాఖలతో ఆగస్టు 1 నుండి 7వతేదీవరకు నిర్వ హించే తల్లిపాల వారోత్స వ కార్యక్రమాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాలలో బిడ్డకు తల్లిపాలు ఎంత ముఖ్యమో వివరించాలని, తల్లిపాల సంస్కృతిని పరిరక్షించాలని, ప్రతి తల్లి తమబిడ్డకు తల్లిపాలు అందించేలా ప్రచార కార్యక్రమాలను అమలు చేయాలని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు అందించడం, మొదటి ఆరు నెలల వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించేలా చూడడం, ఆరు నెలల తర్వాత అనువైన కుటుంబ ఆహారం తల్లిపాలతో అదనంగా అందించడం తదితర విషయాలపై, పోషణ విధానంపై, పోషకాహార లోపంపై వివరించాలని, తల్లిపాలు కొనసాగించకపోతే కలిగే నష్టాలపై జాగ్రత్తలు చెప్పాలని తెలిపారు. జిల్లాలో 3415 మంది గర్భిణీ స్త్రీలు నమోదై ఉన్నారని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులలో పోస్టర్లు, చార్టర్స్ ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఇది ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి గ్రామంలో అంగన్‌వాడి, ఆశ, గ్రామ పంచాయతీ సిబ్బందితో ర్యాలీలు చేపట్టి ప్రజలందరికి తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా మండల మహిళా సభ్యులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సభల ద్వారా వైద్య, అంగన్‌వాడి, ఆశ సిబ్బందితో తల్లిపాలు శిశువులకు ఎంతో అవసరమో చెప్పాలని, అంగన్‌వాడి, ఆశా సిబ్బంది గర్భిణీ స్త్రీలు, బాలింతల ఇళ్లకు వెళ్లి తల్లిపాల ప్రయోజనాలపై వివరించాలని, కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి ముసాయిదాబేగం, జిల్లా వైద్యాధికారి డా. శశికళ, నర్సింహ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అవమానాలు భరించలేక పార్టీ మారాను..

## ఆత్మీయ సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 01 ప్రభాతవార్త:** అధికార బిఆర్‌ఎస్ పార్టీలో గత నాలుగేళ్లలో తాను అనేక అవమానాలు ఎదుర్కొని తీవ్ర మనస్థాపానికి గురై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హిమాలయ ఫంక్షన్ హాల్‌లో జడ్పీఛైర్‌పర్సన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ తాను బిఆర్‌ఎస్ పార్టీ స్థానిక నాయకులతో అనేక అవమానాలకు గురైనట్లు దీంతో తాను మనస్థాపానికి గురై టిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆమె తెలిపారు. అనేక సమావేశాలలో స్థానిక నాయకులు తనను దూరంగా ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను స్థానికురాలని కాననే అపోహలు కొంతమందిలో ఉన్నాయని గతంలో ఇక్కడ పాలించిన నాయకులు స్థానికేతరులే కదా అని ప్రశ్నించారు. పేద, బడుగు, బలహీన వర్గాల నుండి తాను ప్రశ్నిస్తున్నానని బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలనే తపనతో తాను రాజకీయాలలోకి వచ్చినట్లు ఆమె తెలిపారు. అంతేకాక జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తాను ఎమ్మెల్యేగా ఎంపికైన మరుక్షణం జర్నలిస్టులకు ఇల్లు కేటాయించేలా కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, గట్టు సత్యనారాయణ, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## 25.9 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం

**-కోయిలకొండ,అంకిళ్ల వాగుల నుండి వచ్చి చేరుతున్న నీరు**



**దేవరకద్ర,ఆగస్టు 01 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్ హౌజ్ నుండి ప్రాజెక్టుకు కృష్ణజలాల తరలింపు ఇటీవల నిలిపివేశారు.వర్షాలు పడుతుండటంతో వాటిని నిలిపివేశారు.వర్షాలు కురుస్తుండటంతో కోయిలకొండ,అంకిళ్ల వాగుల నుండి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం ప్రారంభమైంది.దీంతో మంగళవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 25.9 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 6.6 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.

## మృతుల కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర,ఆగస్టు 01 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో మృతి చెందిన మృతుల కుటుంబసభ్యులను మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు.వెంకటాయపల్లిలో ఆరోగ్యం బాగా లేనందున బద్రవల్లి హన్మంతు,చీరల రంగయ్యలు మృతిచెందారు.ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే ఆల ఆ గ్రామానికి వెళ్లి సర్పంచ్ సక్కరి అంజనేయులుతో కలిసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుల పార్థీవ దేహాలపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అందరితో కలసి మెలసి ఉండే ఇద్దరు ఒకేసారి,ఒకేరోజు మృతిచెందడంతో మృతుల గ్రామమైన వెంకటాయపల్లిలో విషాధఛాయలు అలుముకొన్నాయి.ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,సర్పంచ్ సక్కరి అంజనేయులు,దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ దోకూర్‌నరేందర్‌రెడ్డి,నాయకులు బాల్‌రాజ్,కొండ శ్రీనివాస్‌రెడ్డి,రాము,సంబందిత అధికారులు,రైతులు,బీఆర్ఎస్ మండల నాయకులు, సంబందిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతి సద్వినియోగం చేసుకోవాలి..



**ఉప్పునుంతల,ఆగస్టు 01 ప్రభాతవార్త :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి మందులు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి డా. శివలీల సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాతావరణ మార్పులను బట్టి వచ్చే రోగులకు హోమియోపతి మందులు అందుబాటులో ఉన్నాయని, దీర్ఘకాలిక రోగులకు హోమియో మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో హోమియోపతి వైద్యాధికారిణి డా. శివలీల, డా. స్వప్న, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నిషియన్ మల్లేష్, ఆయుష్ విభాగం నజీర్, తాండ్ర తిర్పతయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన ఏబీవీపీ నాయకులు..



**అమరచింత,ఆగస్టు1,ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో మార్పు కోసం మహా ఉద్యమంలో భాగంగా విద్యార్థి సమస్యలపై పరేడ్ గ్రౌండ్స్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించే కదనభేరి సభకు అమరచింత నుండి ఏబీవీపీ నాయకులు మంగళవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. గత తొమ్మిది సంవత్సరాలూ విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏబీవీపీ విద్యార్థి సంఘం కదనభేరి నిర్వహిస్తున్నట్లు జిల్లా నాయకులు వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అచల్ , మండల నాయకులు రవివర్మ, ప్రశాంత్, యల్లస్వామి, రాఘవేంద్ర, రాజేష్, సందీప్, సివి మహేష్, భరత్ సాయి రవి మహిళా కన్వీనర్ కల్పన మహిళా నాయకురాలు కావేరి త్రిష సంధ్య, రహమత్, స్నేహ నాగేశ్వరి సౌజన్య భార్గవి సంగీత, వైష్ణవి మండల నాయకులు జలంధర్ , కురుమూర్తి, బాలకృష్ణ, రాము, తక్లి కార్తిక్, గణేష్,అభి,సునీల్, కిషోర్,నాని, లోకేష్, రామ్,రాజ్,నరేష్,మహబూబ్ ,అన్వేష్,నాని,ఖలీల్, మహేష్, తదితరులు హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొన్న దేవరకద్ర బాలన్న

**మూసాపేట,ఆగస్టు 01 ప్రభాతవార్త:**మూసాపేట మండలం, కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం బిజెపి కార్యకర్తల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న పాల్గొని ముఖ్య సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బిజెపి పార్టీ బలోపేతానికి 40 సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్న గోవర్ధన్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం దేవరకద్ర బాలన్న మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలలో దేవరకద్ర నియోజకవర్గంలో బిజెపి గెలవడానికి చేయవలసిన విధివిధానాలను వారితో పంచుకున్నారు. రానున్న ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గంపై బిజెపి జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు రవిందర్‌గౌడ్, బూత్ అధ్యక్షులు అనిల్‌కుమార్, వెంకటేష్, బిజెపి నాయకులు వెంకట్రాములుగౌడ్, రాములు, ఆంజనేయులు, శేషయ్య, రాము, మహెందర్, మన్నమయ్య, కొండన్న పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎంజెఆర్ ట్రస్ట్ డైరెక్టర్..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 01 ప్రభాతవార్త:**ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరంలో భాగంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సూచన మేరకు మల్కాపూర్ గేటు వద్ద డీటీఓ కార్యాలయంలో స్లాట్ బుకింగ్, వాహన పరీక్ష కేంద్రాన్ని ట్రస్ట్ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజెఆర్ ట్రస్ట్‌లో ధరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం నుంచి మల్కాపూర్ గేటు దగ్గర డీటీఓ కార్యాలయంలో లర్నింగ్ స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందన్నారు. లర్నింగ్ టెస్ట్‌లో పాల్గొని పాస్ అయిన వారికి ఎల్ఎల్ఆర్ అంజేస్తామన్నారు. అనంతరం వారు ఎంచుకున్న బైక్, కారు, ఆటో, ట్రాక్టర్‌కు సంబంధించి 40 రోజుల్లో డ్రైవింగ్ నేర్చుకున్న వారికి వారు ఎంచుకున్న వాహనం డ్రైవింగ్ టెస్ట్ చేసి టెస్ట్‌లో పాస్ అయిన వారికి ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీటీఓ ఏర్రి స్వామి, పార్టీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పద్మశాలిల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి..

**అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి**



**అమరచింత,ఆగస్టు1,ప్రభాతవార్త:** పద్మశాలిల హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని అచల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి పద్మశాలి కులస్తులను కోరారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో ఏర్పాటు చేసిన పద్మశాలి సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలి కులస్తుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఓటు ఆ్యంకకు కోసమే అన్ని రాజకీయ పార్టీలు వినియోగించుకుంటున్నాని వెనుకబడిన పద్మశాలిలను ఏ పాలక ్రభుత్వాలు ఆదుకోవడం లేదనిఆయన విమర్శించారు. రాబోయే ఎనినకలలో పద్మశాలీలు ఏ పార్టీకి మద్ధతు ఇవవకుండా మన ఓట్లు మనమే వేసుకోవాలని ఆయన పద్మశాలి కులస్తులను కోరారు. రాజకీంగా ఆర్థికంగా వెనునుకబడిన పపద్మశాలి కులస్తులకు అసెంబ్లీ, పార్లమెంట్‌లో పద్మశాలి కులస్తులకు టికెట్లు కేటాయించాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలను కోరారు. పద్మశాలి కుల సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో పద్మశాలి రాజకీయ శంఖారావం సభను నిర్వహిస్తున్నామని ఈ సభకు అధిక సంఖ్యలో పద్మశాలిలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చ ప్రభాకర్, జగన్నాథం, దేవరకొండ లచ్చన్న, సత్యబాబు, తాటికొండ రమేష్, మహంకాళి ప్రభాకర్, పారుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం...

**- రూ.5వేల కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి... - ప్రభుత్వ పథకాల్లో పేద ఆర్యవైశ్యులకు స్థానం కల్పించాలి... - కల్వకుర్తిలో ఆర్డీఓకు వినతి...**



వాసవీ మాత ఆలయం నుంచి ర్యాలీగా వస్తున్న ఆర్యవైశ్య, అనుబంధ సంఘాల నాయకులు



కల్వకుర్తిలో పట్టణంలో ఆర్యవైశ్య, అనుబంధ సంఘాల నాయకుల భారీ బైక్ ర్యాలీ




ఆర్డీఓ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి, ఆగస్టు 01 ప్రభాతవార్త:**రూ.5వేల కోట్ల నిధులతో ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అధ్యక్షతన స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సమావేశం నిర్వహించారు.అనంతరం భారీ బైక్ ర్యాలీగా వెళ్లి కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బచ్చు రామకృష్ణ,ఉప్పల వెంకటేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 2018 ఎన్నికల సందర్భంగా ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటి వరకు నేరవేర్చలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నేటికి ఆర్యవైశ్య సామాజిక వర్గంలో కొంత మంది ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం కల్వకుర్తి నుంచే ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించుకుంటామన్నారు. ఎన్నో రకాల వ్యాపారాలు చేస్తూ ఈ రోజు సమాజ ఆర్థిక స్థితిగతికి వెన్నుదన్నుగా నిలిచిన సమాజంలో రాజకీయంగా ఎంతో వెనుకబాటుకు గురైందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా తగిన సముచిత స్థానం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

**ఉద్యమాల ద్వారా ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధ్యమవుతుంది...**

ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్, అవోపా తదితర అనుబంధ సంఘాలన్ని సంఘటితంగా ఉద్యమిస్తేనే ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ సాధ్యమవుతుందని డీసీసీబీ డైరెక్టర్, ఆర్యవైశ్య నాయకులు గంప వెంకటేష్‌గుప్త అన్నారు.సమాజాభివృద్ధిలో ఇతోధికంగా తమ వంతు సేవ చేస్తున్న ఆర్యవైశ్యులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఐకమత్యంగా ఉంటే ఆర్యవైశ్యులపైన జరిగే దాడులు తిప్పి కొట్టవచ్చునని ఆయన అన్నారు.

**రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు...** ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ఉద్యమాన్ని కల్వకుర్తి నుంచి ప్రారంభిస్తున్నామని కండె హరి ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వం దృష్టికి తమ డిమాండ్లను తీసుకెళ్లి కార్పొరేషన్ సాధన దిశగా ప్రతి ఒక్కరు కదిలి రావాలని ఆయన ఆర్యవైశ్య సభ్యులకు పిలుపునిచ్చారు.

**ఐక్య ఉద్యమాల ద్వారానే ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధ్యమవుతుంది...** ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉద్యమాలు చేస్తేనే ప్రత్యేక కార్పొరేషన్ సాధ్యమవుతుందని కల్వకుర్తి వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ జూలూరి రమేష్‌బాబు పేర్కొన్నారు. ఆర్యవైశ్య సమాజంలో విద్యపరంగా సామాజిక ఆర్థిక పరంగా వెనుకబాటుకు గురైన వారిని సంఘం తరుపున ఆదుకుంటేనే ఐకమత్యంగా ముందుకు సాగుతామన్నారు.

**ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా నిలువాలి...**

ఎంతో మంది ఆర్యవైశ్యులు ఆర్థిక సమస్యతో సతమవుతున్నారని, తోటి వారికి చేయూతనందించే ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా నిలువాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండూర్ గోవర్ధన్ అన్నారు. కార్పొరేషన్ సాధించే వరకు దశల వారిగా ఉద్యమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు కొండూర్ కృష్ణయ్య, పాపిశెట్టి రాము, శ్రీను, శివ్వ జగదీశ్వర్, గోపాల్ గుప్త,చిగుళ్లపల్లి శ్రీధర్, ఉప్పు ఆంజనేయులు, దాచేపల్లి శ్రీను, శేఖర్, వీరేష్, మెడిశెట్టి సురేష్, అంజయ్య, ప్రకాష్, ప్రవీణ్, అల్లంపల్లి రవి, గోవిందు కృష్ణయ్య, రమణ, వాసశేఖర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, తలకొండపల్లి, చారకొండ, కడ్తాల్, ఆమనగల్లు మండలాల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

# కార్మిక గర్జనను విజయవంతం చేయండి




మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్

**మక్తల్,ఆగస్టు 01 ప్రభాతవార్త :** సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆగస్టు4న హైదరాబాద్‌లో జరగబోయే కార్మికగర్జనను విజయవంతంచేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్ కార్మికులకు పిలుపునిచ్చారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆగస్టు4న కార్మిక గర్జన గోడపత్రికను విడుదల చేశారు.ఈసందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కార్మికుల సంక్షేమం గాలి కొదిలిందని సంఘటిత, అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుడు ప్రాణాలు కోల్పోతే భీమా సౌకర్యం లేక కుటుంబం రోడ్డున పడుతుంది. తెలంగాణ ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదన్నారు. భవన నిర్మాణకార్మికులు,మున్సిపల్, గ్రామపంచాయతీ, విద్యుత్, మిషన్ భగీరథ, అంగన్‌వాడి, ఆశా వర్కర్లు, కెజిబివి, ఎన్‌టిపిసి సింగరేణి, స్కీం వర్కర్స్ తదితర రంగాల్లో పని చేస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతనాలు జిఓలు అమలు కావడం లేదు. తక్కువ వేతనాలతో నిత్యావసర వస్తువుల ధరలు భరించలేని స్థితి ఏర్పడింది. కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోతున్నది. దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు.కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల నాలుగవ తేదీన భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో ఇందిరాపార్కు దగ్గర కార్మిక గర్జన సభను కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఈశ్వరయ్య, కొలిమి రాములు, మున్సిపల్ నాయకులు గంగన్న, జి.కృష్ణయ్య, లింగన్న, హనుమంత, బండారి మల్లేష్,బండారి రవి, కె.నర్సప్ప, నరెందర్ పాల్గొన్నారు.

## దగాపడ్డ తెలంగాణ విద్యార్థి కోసం ఎబివిపి మహా ఉద్యమం..

**తెలంగాణ విద్యార్థి కదనబేరి పేరుతో లక్ష మందితో పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ**

**బహిరంగ సభకు తరలి వెళ్లిన మక్తల్ విద్యార్థులు, ఎబివిపి నాయకులు**



బహిరంగ సభకు బయలుదేరిన ఎబివిపి నాయకులు

**మక్తల్,ఆగస్టు 01 ప్రభాతవార్త :** విద్యా వ్యవస్థ పట్ల తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ అచల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో దగాపడ్డ తెలంగాణ విద్యార్థి మార్పు కోసం మహా ఉద్యమం పేరుతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో లక్షమంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి మక్తల్ ప్రాంతం నుండి విద్యార్థులు ఎబివిపి నాయకులు బయల్దేరి వెళ్లారు. తెలంగాణ వచ్చి పదేళ్లు కావస్తున్నా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న విద్యా రంగంలో మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని బడ్జెట్ నుండి భవనం వరకు ఎక్కడ కూడా తెలంగాణ విద్యార్థి సమాజానికి న్యాయం జరగలేదని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన విద్యార్థులే నేడు ప్రభుత్వం మీద యుద్ధం చేస్తున్నారని అయినా కూడా తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థుల సమస్యలు పాఠశాలల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయకపోతే ఎబివిపి ఆధ్వర్యంలో మరెన్నో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ నగర కార్యదరిన వంశీ, సహాయ కార్యదర్శి వినయ్, ఉపాధ్యక్షుడు నితిన్, శరణ్, నితిన్, నిచల్, శివప్రసాద్, రవిరాజ్, నరేష్, నిహాల్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ..



మాట్లాడుతున్న ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 01 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గం సంగంబండ గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో ఒక వెలుగు వెలుగుతూ తన రియల్ ఎస్టేట్ రంగంలో 30 వేల మందికి ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి మక్తల్‌లో తన సహచరులతో కలిసి బికెఆర్ ఫౌండేషన్ స్థాపించారు. వారి సంస్థలో పని చేసే వారికి కరోనా సమయంలో లక్షలాది రూపాయలు వెచ్చించి స్వయంగా వారికి వైద్యాన్ని అందించారు. నూతనంగా మక్తల్‌నియోజకవర్గంలో బికెఆర్ ఫౌండేషన్‌ను స్థాపించడం జరిగిందని దీని ద్వారా ఆగస్టు మూడవ తేదీ ద్వారకా ఫంక్షన్ హాల్‌లో ఈ నియోజకవర్గంలో ఉండే పేద మహిళలకు ప్రతి గ్రామం నుంచి కొందరిని ఎంపిక చేసి దాదాపు 1000 మందికి ఐదు మండలాలలో కుట్టుమిషన్లను పంపిణీ చేయనున్నట్లు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ తను పుట్టిన గ్రామానికి, మండలానికి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ధృఢ సంకల్పంతో బికెఆర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని అన్నారు. ఆగస్టు 3న వెయ్యి మందికి కుట్టు మిషన్లు అందించి ఫౌండేషన్ కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి చంద్రకాంత్‌గౌడ్, నీలప్ప ముదిరాజ్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణగుప్త,మాజీసర్పంచ్ గడ్డంపల్లి హనుమంతు, గణేష్‌కుమార్, మాజీ ఎంపిటిసి రాములు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..



రైతులకు ఉచిత మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ,ఆగస్టు 01 ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా పశు వైద్య సిబ్బంది వారు వేస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను గ్రామీణ ప్రాంతాలలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి రైతాంగానికి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల పశు వైద్య శాఖ కార్యాలయం ఆవరణలో పశువైద్యశాఖ అధికారి డా. రేవంత్ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డితో పాటు గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత భీమిరెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, వైస్ ఎంపిపి బి.కృష్ణ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతరించిపోతున్న పాడి సంపదను కాపాడుకునేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. పశు సంరక్షణ కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు.పాడి పశువులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి రోగ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తమ పశువులకు వేయించుకుని కాపాడుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో అభంగపట్నం పశువైద్యురాలు జయప్రద, పశువైద్య సిబ్బంది షామొద్దిన్, ప్రశాంత్, అటెండర్ నయుం, గోపాల మిత్రలు బి. వెంకట్‌నారాయణ, రామకృష్ణ, వెంకోజీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టుకు నీరు విడుదల..

మొదటి పేజీ తరువాయి భాగం..



లబ్దిదారులకు సియం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమ అందుతుందన్నారు.అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యంపీపీలు రమాశ్రీకాంత్‌యాదవ్,హర్షవర్ధన్‌రెడ్డి,గుంతమోనిక,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ దోకూర్‌నరేందర్‌రెడ్డి,ఉమామహేశ్వర్‌రెడ్డి, నాయకులు బాల్‌రాజ్,కొండ శ్రీనివాస్‌రెడ్డి,రాము,సంబందిత అధికారులు, రైతులు, బీఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన డిఆర్‌డిఓ



**ఉప్పునుంతల,ఆగస్టు 01 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ వారిగా నిర్వహిస్తున్న నర్సరీలను మంగళవారం డిఆర్‌డిఓ పిడి నర్సింగ్‌రావు పరిశీలించారు. మండలంలోని సదగోడు, లక్ష్మాపూర్, మర్రిపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి నర్సరీ, క్రీడా ప్రాంగణం, హరితహారం కార్యక్రమాన్ని పరిశీలించారు. డిఆర్‌డిఓ పిడి నర్సింగరావుతో పాటు ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, ఇజిఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్,ఎపిఎం సైదులు,పంచాయతీకార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్, సర్పంచ్‌లు కాల్వ పుష్ప గోవర్ధన్‌రెడ్డి,మల్లారెడ్డి,పద్మ,ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి చారి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తిమ్మప్పస్వామి కళ్యాణం



**మల్దకల్, ఆగస్టు 01 ప్రభాతవార్త :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం శ్రీ తిమ్మప్పస్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయ కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రవి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. వడ్డేపల్లి మండలం పచ్చర్ల గ్రామానికి చెందిన బి.విద్యా మురళీధర్‌రావు దంపతులు కళ్యాణాన్ని జరిపించారు. వారికి పట్వారి అరవిందరావు శేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో దీరేంద్రదాస్, నాగరాజుశర్మ, చక్రధర్, చంద్రశేఖర్‌రావు, వీరారెడ్డి, హనుమన్న పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు:డాక్టర్ మధుసుదన్



**మూసాపేట,ఆగస్టు 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళవారం పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా ఉండానికి మండల పశువైద్యాధి కారి డా. మధుసూదన్ ఆధ్వర్యంలో 40 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా డా. మధుసూదన్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రైతులు తమ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బండ వెంకటేశ్వర్‌రెడ్డి, గువని కొండయ్య, చంద్రమోహన్‌గౌడ్, గొల్లగోపి, జింకల స్వామి, పశువైద్య సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం సభ్యులకు ఘన సన్మానం



నూతనంగా గౌడ కమిటీలో ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 01 ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన తాలూకా గౌడ సంఘం సమావేశంలో ఎన్నికైన కల్వకుర్తి తాలూకా, కల్వకుర్తి పట్టణ, మరియు కల్వకుర్తి మండల గౌడ సంఘం నాయకులను కల్వకుర్తి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల గౌడ సంఘంలో ఎన్నికైన కల్వకుర్తి తాలూకా కోశాధికారి కొమ్మగొని రవిగౌడ్, పట్టణ అధ్యక్షులు కార్వంగ శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు కల్వకుర్తి పట్టణ గౌడ సంఘం కమిటీ సభ్యులను మరియుకల్వకుర్తి మండలఅధ్యక్షులు లాల్‌కోట దామోదర్‌గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు పలుస నరేష్‌గౌడ్, కోశాధికారి జంగయ్యగౌడ్‌లతో పాటుతాలూకా, కల్వకుర్తి పట్టణ, కల్వకుర్తి మండలానికి ఎన్నికైన పలువురు గౌడ సంఘం నేతలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు హన్మనాయక్, భాస్కర్‌రెడ్డి, దున్న సురేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనకు ఆర్డీఓ కార్యాలయానికి తరలిన ఆర్యవైశ్యులు



బైక్ ర్యాలీ కార్యక్రమానికి తరలివెళ్తున్న ఆర్యవైశ్య మరియు అనుబంధ సంఘాల నాయకులు

**వెల్దండ, ఆగస్టు 01 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం కల్వకుర్తిలోచేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి వెల్దండ నుంచి ఆర్యవైశ్యులు బైక్ ర్యాలీ ద్వారా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు 2018లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నేటికి అమలు చేయలేదని, ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తరలివెళ్లిన వారిలో జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్, సంఘం నాయకులుజూలూరి కుమారస్వామి, పూరి వజ్రలింగం, శివ, కృష్ణ, జగదీశ్వర్, తిరుపతయ్య, రాఘవేందర్, శ్రీను, అనిల్, సంతోష్, రాజు, సైదులుతో పాటు తదితరులు ఉన్నారు.

## సీఐని సన్మానించిన రవీందర్‌రావు



**వెల్దండ, ఆగస్టు 01 ప్రభాతవార్త:** వెల్దండ పోలీస్ సర్కిల్ వలయాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సోమ నర్సయ్యను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోనగోటి రవీందర్‌రావు ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బాదేపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో సీఐని సన్మానించారు. సన్మానించిన వారిలోనాగరాజుగౌడ్, రమేష్‌గౌడ్, కృష్ణ ముదిరాజ్, బొక్కల శ్రీనివాస్, చంద్రయ్య, దేవేందర్, శ్రీశైలం, గోపాల్, మల్లేష్, ఆశన్న, శ్రీను ఉన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు 01 ప్రభాతవార్త:** పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని పశువైద్యులు శ్యాంసుందర్ తెలిపారు. మండలంలోని అజిలాపూర్ గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, ముద్దచర్మ వ్యాధి టీకాలను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్ మాట్లాడుతూ పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్, పశువైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, నర్సింహ్మా, మొగులయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం శ్రేయస్కరం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీమతమ్మ

**వెల్దండ, ఆగస్టు 01 ప్రభాతవార్త:** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు తాగించడం శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతమ్మ అన్నారు. మండల కేంద్రంలోని 3వఅంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన పౌష్టికాహారాన్ని బాలింతలకు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా మొలకలపల్లి పరుశరాముడు



ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన మొలకలపల్లి పరుశరాముడు

**వనపర్తి విద్యా విభాగం, ఆగస్టు1, ప్రభాతవార్త:** ఎంఎస్ఎఫ్ జిలాల కన్వీనర్‌గా మొలకలపల్లి పరశురాముడును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నియమించారు. ఈ సందర్భంంగా మొలకలపల్లి పరుశరాముడు మాట్లాడుతూ...నాపై నమ్మకం ఉంచినన్ను జిల్లా కన్వీనర్‌గా నియమించిన ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తీక్ మాదిగకు కృత జ్ఞతలు తెలిపారు. జిల్లాలో విద్యార్థి కమిటీలు వేసి మాదిగ విద్యార్థులను ఏకం చేసి మాదిగ విద్యార్థులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తా నని, ఛలో హైదరాబాద్ మాదిగ విశ్వరూపం మహా సభను విజయవంతం చేయడం కోసం తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

# ఓటర్ల సౌకర్యార్థం పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు ప్రతిపాదనలు : జిల్లా కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు01 ప్రభాతవార్త:** ఓటర్ల సౌకర్యార్థం పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి అన్నారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని తెలిపారు. శాసనసభ నియోజకవర్గాల వారిగా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వేరే ప్రాంతానికి తరలించాల్సిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు, ఓటర్ల సంఖ్య ఆధారంగా ఒకే పోలింగ్ స్టేషన్‌లో విలీనం అయ్యే పోలింగ్ కేంద్రాల వివరాలతో కూడిన ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఐజలో ఉన్న పురాతన కాలంనాటి, శిథిలావస్థకు చేరిన భవనాలలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను వేరే చోటికి మార్చడం జరిగిందని, 1400లకు పైగా ఉన్న ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల పరిధిలోకొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, కొత్తగా ఏర్పడిన కాలనీల పరిధిలోకొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, రెండు కిలోమీటర్లు అంతకంటే ఎక్కువ దూరంలో పోలింగ్ స్టేషన్లు ఉన్నప్రాంతాలను గుర్తిస్తూ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 592 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. ఈ ప్రతిపాదనలను ఆమోదం నిమిత్తం ఆగస్టు 4వ తేదీలోపు ఎన్నికల సంఘానికి పంపనున్నామని తెలిపారు. మార్పులు, చేర్పులు జరిగిన పోలింగ్ కేంద్రాల గురించి ఓటర్లకు తెలిసేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారకార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు అంశాలపై కలెక్టర్ వారికి అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. ఎక్కడైనా డూప్లికేషన్ ఉన్నట్లు గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సూపరింటెండెంట్ వరలక్ష్మి, సురేష్, బిఆర్ఎస్‌పార్టీ సుభాన్, వైఎస్ఆర్‌సిపిరహమాన్, కాంగ్రెస్‌పార్టీ జమాల్, బిజెపి తరుణ్ కుమార్, సిపిఐ ఆంజనేయులు, సిపిఎం ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం

■ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి



గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మద్దూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కొత్తగా ఏర్పాటు అయిన కొత్తపల్లి మండలంలోని గొర్లోనిబావి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ నిధులు 20 లక్షలతో మంజూరైన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలు ఉండేవి కావు, తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌గొల్ల కృష్ణయ్య, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రైతు సమన్వయ అధ్యక్షుడు రాష్ట్ర ఫైనాన్షియల్ డైరెక్టర్, మాజీమార్కెట్ ఛైర్మన్, మండలస్థాయి టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ఉపసర్పంచ్, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న కాంగ్రెస్ నేత పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి

**అమరచింత, ఆగస్టు1, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు లేక పూర్తి గుడిసెలో నివసిస్తున్న అమరచింత పట్టణానికి చెందినచాకలి సాయిబాబా వెంకటమ్మ దంపతులకు మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నేత పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పోలి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే పేదలకు ఇండ్లు ఇస్తామని ఆయన బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల నష్టపోయిన పేదలను ఆదుకోవడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మాజీ మండల అధ్యక్షులు జీఎం విష్ణుయాదవ్, చాకలి విజయ్, జాన్, నందిమల్ల చంద్రశేఖర్‌రెడ్డి, పారిపల్లిశ్రీను, జానకి, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు స్వగృహంలోకాంగ్రెస్ నేత పోలీస్ చంద్రశేఖర్ రెడ్డిని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# అభివృద్ధి విరోధకుల పైశాచిక ఆనందం

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అఫిడవిట్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్‌చీట్ దాచిపెట్టి కోర్టులో తప్పుడు ఫిర్యాదులు
- సగం చదివిన న్యాయవాదుల తప్పుడు ప్రచారం
- మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేష్




2018 ఎన్నికల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో సక్రమంగా ఉందంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్‌చీట్ పత్రాన్ని మీడియాకు ప్రదర్శిస్తున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు1 ప్రభాతవార్త:** మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్ 2018 ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ఆరోపిస్తూ కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి అప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఈ అఫిడవిట్ అంశంలో ఎలాంటి పొరపాటు లేదని ఫిర్యాదుదారునికి పంపించిన క్లీన్‌చీట్ అంశాన్ని దాచిపెట్టినట్లు మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు తెలిపారు. మహబూబ్‌నగర్‌ను ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్న మంత్రిపై కొందరు కుట్రతో కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అభివృద్ధి విరోధకులంతా కలిసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 ఎన్నికల్లో చట్ట ప్రకారంగానే మంత్రి అఫిడవిట్ దాఖలు చేశారని ఈ అంశంపై కొందరు చేసిన ఆరోపణల నేపథ్యంలో అప్పుడే కేంద్ర ఎన్నికల సంఘం ఫిర్యాదుదారునికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అఫిడవిట్‌లో ఎలాంటి ట్యాంపరింగ్ జరగలేదని స్పష్టం చేసిందని మున్సిపల్ ఛైర్మన్ గుర్తు చేశారు. అయితే ఆ సదరు ఫిర్యాదుదారుడు ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్‌చీట్‌ను దాచిపెట్టి మరోసారి ఫిర్యాదు చేశారని ఆయన అన్నారు. ఈ అంశంలో బిజెపి నాయకులు, న్యాయవాదులైన మాజీ న్యాయశాఖ మంత్రి చంద్రశేఖర్ ఎన్‌పి వెంకటేష్ అవగాహన లేకుండా మాట్లాడారని విమర్శించారు. అడ్వకేట్ అనే పదానికి అర్థం లేకుండా ప్రవర్తించారని అన్నారు. బ్లాక్ మెయిలర్ల మాటలు విని తప్పుడు మాటలు మాట్లాడవద్దని వారికి హితవు పలికారు. ఈ అంశంపై ప్రజలు అంతా గమనిస్తున్నారనిఅన్నారు. మొదటి నుంచి ఈ అఫిడవిట్ అంశంలో కావాలని మంత్రిపై బురదజల్లే కార్యక్రమం ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతున్నదని మంచి పనులు చేసి ప్రజల హృదయాలు గెలవాలి కానీ ఇలా తప్పుడు ప్రచారంతో కాదని ఆయన అన్నారు.

**క్లీన్ చీట్‌ను దాచి మరోసారి కోర్టుకు వెళ్లారు: మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్**

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్‌చీట్‌ను దాచిపెట్టి మరోసారి కోర్టుకు వెళ్లారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్ అన్నారు. కోర్టులో ఒకటి జరిగితే బయట మరో తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక, ఆయన చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, ఆయనకున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కోర్టు ఏదైనా కేసు విషయంలో విచారించమని ఆదేశించినంత మాత్రాన నేరం చేసినట్లు కాదని విచారణ తర్వాత నిజనిజాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. ప్రజల హృదయాలనుగెలవలేక పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. మంత్రిపై జరుగుతున్న తప్పుడు ప్రచారన్ని ప్రజలంతా గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముడా ఛైర్మన్ గంజివెంకన్న, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మైనార్టీ నాయకుడు జావేద్‌బేగ్ ఉన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు సద్వినియోం చేసుకోవాలి



**ఇటిక్యాల, ఆగస్టు 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో పశువుల యజమానులు ప్రభుత్వం ఉచితంగా పశువులకు వేసే గాలికుంటు టీకాలను వేయించుకోవాలని ఎంపిపి స్నేహశ్రీధర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామంలో పశువైద్య డా.భువనేశ్వరి ఆధ్వర్యంలో గేదెలు, తెల్లజాతి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేసేకార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 112 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు డా. భువనేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సబీనా, శ్రీరాములు, రాజేంద్ర పాల్గొన్నారు.

### 27వ రోజు గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

**బాలానగర్, ఆగస్టు 01 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో 27వ రోజు వినూత్న రీతిలో సీఎం కెసిఆర్‌కు తమ జీతాలు పెంచాలని, గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కెసిఆర్ చిత్రపటంతో, బతుకమ్మలతో బాలానగర్ గ్రామంలో ర్యాలీ తీసి కెసిఆర్ మా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బొడ్డెమ్మలు వేశారు. 27 రోజులైనా సీఎం కెసిఆర్ మాపై కరుణ, దయ లేకుండా వ్యవహరిస్తున్నారని, తండ్రి లాంటి కెసిఆర్ కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం సబబు కాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మైనార్టీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించిన అధికారులు



మైనార్టీ రుణాలకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపిడిఓ, బ్యాంక్ అధికారి

**ఇటిక్యాల, ఆగస్టు 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సెంట్రల్ బ్యాంకు పరిధిలో గల గ్రామాల మైనార్టీలు మూడు నెలల క్రితం మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రాఘవ, సెంట్రల్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సాయికుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో దరఖాస్తు చేసుకున్న యూనిట్ల అనుభవం ప్రస్తుతం చేస్తున్న పనులు వారి విద్యార్హతలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాక 3రోజుల క్రితం యూనియన్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు పరిధిలోగల గల గ్రామాల మైనార్టీ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్‌రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ భారతి పాల్గొన్నారు.

## ఏబీసీడీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం..

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్**



ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్‌గా ఎన్నికైన మీసాల నాగరాజు

**వీపనగండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన మీసాల నాగరాజు వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్‌గా నియమించినందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో కన్వీనర్‌గా నియమించినందుకు బాధ్యతగా జిల్లా కేంద్రంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీ ఎస్‌ను బలోపేతం చేయడానికి, ఎమ్మార్పీఎస్ ఏకైక లక్ష్యంతో ఏబీసీడీలు సాధించేంత వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. పల్లె పల్లెలో కమిటీలు వేసి ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేస్తానని త్వరలో జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామని అధిక సంఖ్యలో కార్యకర్తలు వస్తారని తెలిపారు. మాదిగలు ఏబీసీడీ రిజర్వేషన్ సాధించేంత వరకు నిరంతరం శ్రమిస్తునే ఉండాలని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన మండల వైద్యాధికారి డాక్టర్



విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వంశీకృష్ణ, సిబ్బంది

**వీపనగండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది కేజీబీవీ బాలికల పాఠశాలను సందర్శించడం జరిగింది. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంజరిగింది. కొంతమంది విద్యార్థులకు కండ్ల కలకను గుర్తించి వారికి మందులుపంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ గత ఐదురోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, హాస్టల్ రూమ్ పరిసరాలనుశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంటువ్యాధులు సోకకుండా ఉండాలంటే విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, వసతి గృహ సిబ్బందితగుజాగ్రత్తలు తీసుకోవాలని వారు సలహాలు సూచనలు చేశారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

**అడ్డాకుల, ఆగస్టు1, ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీటీసీ రంగన్న గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. డాక్టర్ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... మంగళవారం నుండి శనివారం వరకు అడ్డాకుల గ్రామంలో రైతు సోదరులు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. గోజాతి పశువులు 25 గేదె జాతి పశువులు 42 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ స్టాఫన రాములు, రామారావు, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న వాకిటి శ్రీహరి

**మక్తల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కల్లూరి గోవర్ధన్ ఆధ్వర్యంలో కొనసాగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజులలో అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటింటికి చేరవేయాలని అందులో భాగంగా నేడు ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి డోర్ డోర్ తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి వివరించాలని జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి, యువజన కాంగ్రెస్ కార్యకర్తలనుఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుంతలి రవికుమార్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నూరుద్దిన్, పట్టణ అధ్యక్షులు రవికుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సెక్రెటరీ నరసింహ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు బాలు, కృష్ణ, భీమేష్, మైను, నాగరాజు, ఆంజనేయులు, వెంకటేష్, చెన్నప్ప, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**కెటిదొడ్డి, ఆగస్టు 01 ప్రభాతవార్త:** మండల తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి బోయలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఉపాధిని కల్పించుటకై మండల తహసిల్దార్‌కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జనాభా కలిగిన నడిగడ్డ ప్రాంతమైన గద్వాల నియోజకవర్గంలో వాల్మీకి బోయలు అత్యధికంగా ఉన్నారని కావున వాల్మీకి బోయలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలను ఏవిధంగా అయితే అందజేస్తుందో వాల్మీకి బోయల కులస్తులకు కూడా ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉపాధి సంక్షేమంకై 2 లక్షల రూపాయలను కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి సమన్వయకర్తలు అంజి, భీమన్‌గౌడ్, ఉరుకుందు, ఉల్లిగప్ప, సుభాన్, జంగిలప్ప, సుభాష్, దస్తగిరిగౌడ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె



సహపంక్తి భోజనం చేస్తున్న కార్మికులు

**కల్వకుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం కల్వకుర్తి కమిటీ ఆధ్వర్యంలో జేఏసీ పిలుపుమేరకు చేపట్టిన సమ్మె మంగళవారానికి 27వ రోజుకు చేరుకుంది. యూనియన్ మండల కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కేటగిరిల వారిగా వేతనాలు చెల్లించి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రమాద భీమా రూ.10లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో చంద్రయ్య, హుస్సేన్, బాలయ్య, కృష్ణయ్య, పరుశరాములు, బాలమైసమ్మ తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ సక్సెస్

● 62 మంది బాలలకు రక్షణ ● ఎస్పీ నరసింహ వెల్లడి



ఆపరేషన్ ముస్కాన్‌లో పాల్గొన్న అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా బాలలకు హక్కులను కల్పించడానికి ఆపరేషన్ ముస్కాన్ -9 బృందం జూలై1 నుంచి 31 వరకు చేసిన రెస్క్యూ ఆపరేషన్ కృషి ఫలించిందని ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలీస్, రెవెన్యూ, విద్యా, కార్మిక శాఖ బాలల రక్షణ విభాగం అధికారులు భాగమయ్యారని పేర్కొన్నారు. అధికారులందరి సమన్వయంతో జిల్లాలోనికార్మికులను గుర్తించి వాళ్లనుబడిలో చేర్పించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18ఏండ్లలోపు వారిని పనిలో పెట్టుకున్న యజమానులకు జరిమానా విధించారు. తల్లిందండ్రులకు పోలీసుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. వీటితో పాటు ఆయా ప్రాంతాల్లోని చిన్నారుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్లీ పిల్లలను పనిలో పెట్టుకుంటే తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ఎవరైనా బాలకార్మికులను గుర్తించివారు డయల్ 100 లేదా 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, పీసీఎస్ సత్యపాల్,జగదీశ్, నరసింహ, మోహన్, డబ్ల్యూహెచ్‌జీఎస్ సరస్వతీ, లక్ష్మి పాల్గొన్నారు.

## కెనాల్ ద్వారా నీటి విడుదల



కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**మాగనూరు, ఆగస్టు 01 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని సంగంబండ చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుడి హై లెవల్,లో లెవల్ కెనాల్ కాల్వకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఇప్పటికే వర్షాలు కురిసినందున రిజర్వాయర్ కింద రైతులు నారుమళ్లు పోసుకుని వరినాట్లు నాటేందుకు సిద్దంగా ఉన్నందున రైతులు పొలాలను దమ్ము (కరిగెట)చేయడానికి సిద్ధపడుతున్నారు. క్రిష్ణా నదికి వరద రావడంతో ముందస్తుగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సంగంబండ రిజర్వాయర్‌కు నీటిని పంపింగ్ చేయడంతో ప్రస్తుతం నిండు కుండలా ఉంది. ప్రాజెక్టు కింద ఆయకట్టును సాగుబడి చేసి నాట్లు వేసుకుంటే మరోసారి రిజర్వాయర్‌ను నింపేందుకు వీలుంటుందని ఎమ్మెల్యే చిట్టెం కుడికాలువకు నీటిని విడుదల చేశారు.కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**లింగాల, ఆగస్టు 01 ప్రభాతవార్త:** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మండల క్యాంపస్‌లో పాల్గొనాలని టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు జె.మోతిరాం తెలిపారు. సోమవారం రాష్ట్ర మహాసభల విరాళాలు, సభ్యత్వ నమోదుకార్యక్రమం సూరపూర్,ధారారం, గ్రామపాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. టీచర్లు ప్రభాకర్‌రావు, నిరంజన్, డిటి నాయక్, మోతిరాం,ఎన్. మోతిరాం, కె.నరసింహులు, యాదగిరిరావు, కె.శంకర్, లింగాల మండల క్యాంపస్‌లో పాల్గొనాలని కోరారు.

## బతుకమ్మలతో పంచాయతీ కార్మికుల నిరసన



బొడ్డెమ్మ వేస్తూ నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

**బాలానగర్, ఆగస్టు 01 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో 27వ రోజు వినూత్న రీతిలో సీఎం కెసిఆర్‌కు తమ జీతాలు పెంచాలని, గ్రామ పంచాయతీ కార్మికులనుప్రభుత్వ ఉద్యోగులుగాగుర్తించాలని కెసిఆర్ చిత్రపటంతో, బతుకమ్మలతో బాలానగర్ గ్రామంలో ర్యాలీ తీసి కెసిఆర్ మా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బొడ్డెమ్మలు వేశారు. 27 రోజులైనా సీఎం కెసిఆర్ మాపై కరుణ,దయ లేకుండా వ్యవహరిస్తున్నారని,తండ్రి లాంటి కెసిఆర్ కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం సబబు కాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు అభిమన్యుడి ఆర్థికసాయం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామపంచాయతీలోని ఇక్కి చిన్నమ్మ (79) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి ఆమె మృతికి సంతాపం తెలిపి ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు అభిమన్యు యువసేన సభ్యులు రూ.5వేల ఆర్థికసాయాన్ని మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో యువసేన మండలాధ్యక్షుడు రామకృష్ణగౌడ్, ఇస్తారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కావలిరాజు, శంకర్,వెంకటేశ్, ఇక్కి, భీమయ్య, చంద్రయ్య, లింగయ్య పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న అభిమన్యుడి యువసేన సభ్యులు

# కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి

● ప్రజాహిత పాదయాత్రకు రెండు రోజులు బ్రేక్

● టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**మిడ్జిల్,ఆగస్టు 01 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలోని అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని ప్రజాహిత పాదయాత్ర పేరుతో పాదయాత్ర చేపట్టడం టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దోనూరు గ్రామం నుంచి రెండోరోజు పాదయాత్ర ప్రారంభించి వల్లపురావులపల్లి, రాన్నపేట గ్రామాల వరకు పాదయాత్రను సాగించారు. రోడ్డుపై ఉన్న గుంతలో కాలు పడడంతో కాలువాపు వచ్చిందని డాక్టర్ సలహా మేరకు రెండు రోజులపాటు పాదయాత్రకు విరామం ఉంటుందని అనిరుధ్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ఆయా గ్రామాల ప్రజలకు వివరిస్తూనే గ్రామాల్లో నిరసన సమస్యలు తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అని గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. టిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలందరిని కోరారు. ఆయా గ్రామాలలో అనిరుధ్‌రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రబ్బని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి,ఎంపిటిసి గౌస్, నాయకులు కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు సంపత్‌కుమార్, నరసింహ, సాయిలు, సంపత్, శ్రీనివాస్‌గౌడ్, సత్యంగౌడ్, శ్రీధర్, జాంగీరు, జంగయ్య, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి, మల్లేష్, జానకి, లక్ష్మారెడ్డి, హరిగౌడ్, శివ, శ్రీనివాస్‌నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



అనిరుధ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయని వారు తమపై విమర్శలా..!?



మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్

**మిడ్జిల్,ఆగస్టు 01 ప్రభాతవార్త:** 60 ఏళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలు ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని నేడాభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీపై ప్రజా ప్రతినిధులు విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని ఎంపిపి బరిగెల సుదర్శన్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జంగిరెడ్డి, ఎంపిపి సుదర్శన్ విలేఖరులతో మాట్లాడారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సేవలను తీసుకున్నారని హెచ్చరించారు. ఇసుక మట్టి మాఫియాలో నేరుగా పరోక్షంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు చలామణి అవుతూ వేల కోట్లను దండుకుంటున్నారని ఒకచోట ఇసుక రవాణాను బంద్ చేయించేందుకు ధర్నాలు చేసిన నాయకులు మరొకచోట ఎందుకు బంద్ చేయించలేదని ప్రశ్నించారు. తమ నాయకులు ఎక్కడ బదనాం అవుతామోనని గ్రహించిన అనిరుధ్‌రెడ్డి అధికారి పార్టీపై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కోట్ల విలువ చేసే తనసొంత భూమిని పేదలకు దానం చేసిన దాతృత్వం కలిగిన మహనీయుడు లక్ష్మారెడ్డిని కొనియాడారు. తండాలకు వెళ్లేందుకు గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకప్రజలు నిత్యం ఇబ్బందులుపడేవారని ఏమైనా లక్ష్మారెడ్డి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి, విజయ, నాయకులు లక్ష్యంపారు జగన్‌గౌడ్, గోపాలు, తిరుపతయ్య, రవింద్ర, వెంకటయ్య, శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

● కనీసం తాగునీరు కూడా ఇవ్వని వాళ్లు అభివృద్ధిపై మాట్లాడుతున్నారు..

● వార్డు పర్యటన, అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు01 ప్రభాతవార్త:** సమైక్య రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 14 రోజులకు ఓసారి తాగునీరు వచ్చేదని అప్పుడు కాంగ్రెస్, బిజెపి నాయకులు ఏంచేశారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. కనీసం తాగడానికి నీళ్లు ఇవ్వని వాళ్లు కూడా ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 4,5 వార్డుల పరిధిలో వార్డు పర్యటన నిర్వహించి వార్డు మెంబర్ 5, హౌసింగ్ బోర్డు కాలనీలో రూ. 46.83 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సిసి రోడ్డు, రామకృష్ణ నగర్ కాలనీ, సంతోష్‌నగర్ కాలనీలలో రూ. 39 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు వార్డుమెంబర్ 4, హౌసింగ్ బోర్డు కాలనీలో రూ. 42.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు,ఎదిర రోడ్డు క్రాంతినగర్ కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సగర కాలనీలోని సగర కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో ప్రజలు పడ్డ కష్టాలు మరిచిపోయేలా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని వీటిని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుపోయే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. పట్టణంలో ఒకప్పుడు గజం 1000 రూపాయలు ఉన్న చోట ఇప్పుడు కనీసం రూ.40 వేలకు పైగా చేరుకుందని ఇదంతా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వల్లే సాధ్యమైందన్నారు. పదివేల మందికి ఉపాధినిచ్చే లిథియం గిగా అయాన్ పరిశ్రమ మాదిరిగానే భవిష్యత్తులో అనేక పరిశ్రమలు రాబోతున్నాయని మంత్రి తెలిపారు. ఐటి టవర్ నుంచి జిల్లా కేంద్రానికి త్వరలో 100 ఫీట్ల రహదారిని నిర్మిస్తున్నామని అన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దుతామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, తెలంగాణ ఏర్పడి తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత విస్తృతంగా తెలియజేయాలని మంత్రి సూచించారు.



సిసి రోడ్లు డ్రైనేజీకి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# సీఎం కెసిఆర్ చారిత్రాత్మక నిర్ణయం

● మలిదశ తెలంగాణోద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్రకీలకం

● యాభైవేల కార్మికుల్లో ఆనందం

● సీఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటామంటున్న ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు

● ఆర్టీసిలో సర్వత్రా హర్షం



**భూత్పూర్,ఆగస్టు 01 ప్రభాతవార్త:** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆర్టీసి ఉద్యోగులు, కార్మికుల కల ఇన్నాళ్లకు నెరవేరింది. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీ నం చేస్తూ ఉద్యోగులు, కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సీఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించ డంతో సర్వత్రా హర్షం వ్యక్తమౌతుంది. అష్టకష్టాలకొడ్చి చాలీచాలని జీతాలతో తమ కుటుంబాన్ని నెట్టుకొచ్చిన తమకు సీఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత ను కల్పించిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సకల జనులసమ్మెలో పస్తు లుండి సమ్మెలో పాల్గొని కొట్లాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకు న్నామని అందుకు ప్రతిఫలంగా సీఎం కెసిఆర్ తమపై దయయుంచి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలివ్వడం ఆనందదాయకమని ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్టీసి ఉద్యోగులు, కార్మికుల తీపి కల : మొహ్మద్ జహంగీర్, కండక్టర్ ...** ఇది ఆర్టీసి ఉద్యోగులు,కార్మికులు చాలా కాలంగా ఆశతో ఎదురుచూస్తున్న చిరకాల కలని, ఇన్నాళ్లకు ఈ కల సీఎం కెసిఆర్ ద్వారా నెరవేరిందని ఆర్టీసి బస్ కండక్టర్ మొహ్మద్ జహంగీర్ అంటున్నారు. ఆర్టీసి చరిత్రలో ఇది సువర్ణ లిచతంగా మిగిలిపోతుందని చెబుతున్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు సీఎం కెసిఆర్ ఆయన తనయుడు ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌లకు ఎంతో రుణపడి ఉంటారని పేర్కొంటున్నారు.



**ప్రభుత్వ సంచలన నిర్ణయం: ఆర్టీసి రిటైర్డ్ టీటీఐ ఆర్య శంకరయ్య**



ఆర్టీసి ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం వారి ఉద్యోగ భద్రత పట్ల సీఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నారని ఆర్టీసి రిటైర్డ్ టిటిసి ఉద్యోగి భూత్పూర్ పట్టణానికి చెందిన ఆర్య శంకరయ్య తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ శుభ సందర్భంలో ఇన్నాళ్లు కార్పోరేషన్ పరిధిలో పని చేసిన ఉద్యోగులు, కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్, జీత భత్యాలు క్రమబద్ధీరించే క్రమంలో వారికి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్, సిసిఎస్‌లో కార్మికులు, ఉద్యోగులు దాచుకున్న డబ్బులు,వాటి సదుపాయాలు నష్టపోకుండా చూడాలి.ఏదేమైనా ఆర్టీసిని ప్రభుత్వంలో కలుపుకోవడం ముదావహం, హర్షదాయకమని చెప్పవచ్చు.

# భూత్పూర్‌లో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**భూత్పూర్,ఆగస్టు 01 ప్రభాతవార్త:** పశువుల్లో తరచూ సంభవించే గాలి కుంటు వ్యాధి నివారణ కోసం మండల పశువైద్యశాఖ మంగళవారం భూత్పూర్ పశు వైద్యశాలలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి ఛైర్మన్ కదిరె శేఖర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వంలో అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. పాడికాధారమైన పశుసంపదను ప్రతిరైతు కాపాడుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ అశోక్‌రెడ్డి,మండల రైతు బంధు అధ్యక్షులు నర్సింహులుగౌడ్, ముడా డైరెక్టర్లు సత్తూరు చంద్రశేఖం గౌడ్,మూస సాయిలు, పార్టీ సీనియర్ నాయకుడు సత్తూరు నారాయణగౌడ్‌తో పాటు ఇతర నాయకులు తూము శ్రీనివాస్‌రెడ్డి, మూస బాలస్వామి,బోరింగ్ నర్సింహులు,అజ్జు,జాకీర్, సత్తూరు సురేష్‌గౌడ్,రాకేష్‌గౌడ్, బ్రహ్మయ్య, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్, బజార్ పరశురాం, గడ్డం మునుస్వామి, మాల వెంకటేష్ పాల్గొన్నారు.



పశువైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- వార్డు సందర్శనలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్



వార్డులో పర్యటిస్తున్న ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1, ప్రభాతవార్త:** చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ సూచించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ఆమె పర్యటించారు. డ్రైనేజీలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. మురుగునీరు చేరకుండా చూడాలని, వర్షపు నీరు నిల్వ ఉంచకుండా చూడాలని సూచించారు. ఆమెవెంట కౌన్సిలర్ చైతన్యచౌహాన్, హరికృష్ణగౌడ్, నాయకులు ముఖీద్, మోయిజ్ ఉన్నారు.

## ఈవిఎంలపై అవగాహన



**భూత్పూర్,ఆగస్టు 01 ప్రభాతవార్త:** మరో ఐదారు నెలల్లో జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న క్రమంలో ప్రజలైన ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మషిన్ (ఈవిఎం)ల పట్ల వినియోగంపై మంగళవారం భూత్పూర్ తహసిల్ కార్యాలయంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి, తహసిల్దార్ చెన్నకిష్టన్న, నాయకులు సత్తూరు నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**అలంపూర్,ఆగస్టు 01 ప్రభాతవార్త :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మానవపాడు మండల ఎస్సై రాము అన్నరు. మంగళవారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటన చేశారు. ఈసందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎక్కడ ఐనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరిత్యా నేరమని పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను హెచ్చరించారు. రోడ్ల వెంబడి బహిరంగ ప్రదేశాల్లో కొంతమంది మద్యం సేవిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందుకోసం తాను ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలో అత్యధిక సంఖ్యలో ప్రయాణీకులను ఎక్కించుకుని ప్రయాణం చేస్తున్నారని, అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ లేకుండా ప్రయాణించే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.